వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ప్రసాదబాబు ను సన్మానిస్తున్న ఎంఎల్ ఏ రాంప్రసాదరెడ్డి



## నారా లోకేష్‌ను కలిసిన వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 6, ప్రభాతవార్త: తెదేపా జాతీయ అధ్యక్షులు, ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్‌ను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి గురువారం కలిసి పుచ్చగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వవెంట తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, యువ నాయకులు మెట్టుపల్లె అమల్‌రెడ్డి, రవిరెడ్డి తదితరులు ఉన్నారు.



## మెడికల్ కాలేజ్‌లో కాంట్రాక్టు ఉద్యోగులను తొలగిస్తాం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లెక్రైం, జూన్ 6 ప్రభాతవార్త :

పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని గురువారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు, ఆసుపత్రి సదుపాయాలపై అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ సరిగ్గా లేదని తాగునీరు, అవుట్‌పేషేంట్లు క్యూలో నిలబడకుండా చూడాలన్నారు. అదే విధంగా మెడికల్ కళాశాలను సందర్శించారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ డిసిహెచ్ డాక్టర్ రాజశేఖర్ ఒకొక్క ఉద్యోగానికి ఒక్కో విధంగా లక్షలు వసూలు చేశారన్నారు. కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తొలగిస్తామని తెలిపారు. ఇక్కడ కూడా శానిటేషన్ అధ్వాన్నంగా ఉందని,రోగులకు మెరుగైన వద్యదం అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సూపరింటెండెంట్ ఎంఎస్.రాజు, ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో నీటి సమస్య

## -బయట వర్షపు నీటితో సమస్య

తంబళ్లపల్లె, జూన్ 6, ప్రభాతవార్త: తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలలో ఓ విచిత్రమైన సమస్య ఎదురైంది. ఆసుపత్రిలో నీటి సమస్య ఒకటైతే ఆసుపత్రి ముందు వర్షపు నీటి మడుగులు ఏర్పడడం రెండో సమస్య. ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో ఓపీ రోగులు, అత్యవసర కేసులు, కు.ని ఆపరేషన్లు, సాధారణ సర్జరీలు జరుగుతూ ఉంటాయి. ఆసుపత్రికి నిత్యం నీటి అవసరం కూడా ఉంటుంది. అయితే గత రెండు మాసాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎనీరు లేక సిబ్బంది తతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపరిష్కారానికి మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య స్థానికంగా గల వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని కొని ఆసుపత్రి అవసరాలను తీర్చి నెట్టుకొస్తున్నారు. ఆసుపత్రిలోని బోరు పనిచేయకపోవడంతో నీటి సమస్య ఏర్పడినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ సమస్య ఓ వైపు వెంటాడుతుంటే ఈ మధ్య కురిసిన వర్షాలకు ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద వర్షపు నీటితో మడుగులు ఏర్పడి రోగుల రాకపోకలతో పాటు ఎమర్జెన్సీ వాహనాలు రావడానికి పడరాని పాట్లు పడుతున్నారు.



ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద సిమెంటు రోడ్డు వేశారు. కానీ అక్కడ నీటి నిలువపై అప్పట్లోనే ఆసుపత్రి వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేసినా సదరు కాంట్రాక్టరు పట్టించుకోకపోవడంతో ఆసుపత్రి ముందు వర్షం పడిన ప్రతి సారి నీటి మడుగులు ఏర్పడి రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేక రెండు సమస్యలు ఆసుపత్రిని పట్టి పీడిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి వైద్య ఉన్నతాధికారులు స్పందించి సామాజిక ఆరోగ్య కేంద్రంలో నీటి సమస్యతో పాటు ఆసుపత్రి ముందు ఏర్పడే నీటి మడుగులు తరలింపునకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్థానిక రోగులు కోరుతున్నారు.

## సుపరిపాలనే నా చేతనైన పని

### టిడిపి ఇంచార్జీ ముక్కారూపానంద రెడ్డి




రైల్వే కోడూరు జూన్ 6 ప్రభాత వార్త..

రైల్వే కోడూరు నియోజకవర్గం లో మంచితనంతోనే పనిచేసే అందరు మన్నలను పొందుతానని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కారూపానందరెడ్డి అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని గంగమ్మతల్లి ఆలయమునందు నియోజకవర్గ ముఖ్య నాయకులతో గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం లో అందరి ఆశీస్సులతో ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ ని గెలిపించుకున్నామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అభ్యర్థిగా అరవ శ్రీధర్ అసెంబ్లీ ఎన్నికలలో విజయ దుందుభి మ్రోగించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు బి చంగల్ రాయులు, కట్టా గుండయ్య నాయుడు తోపాటు ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు నరి సింహులు, అరవింద్ నివాసాలలో మొట్టమొదటిసారిగా వారి నివాసాలలో పాల్గొనడం జరిగిందని రూపానందరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని వారు అన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రథంలో నడిపించి ప్రజల రుణాలను తీర్చుకుంటామని అన్నారు. ఐదు మండలాలలో ఉన్న ముఖ్య సమస్యలను స్వీకరించి వాటికి పరిష్కార కార్యక్రమాలను త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తామని ఆయన అన్నారు. కక్షలకు ప్రతీకార చర్యలకు తాము వ్యతిరేకమని ఆయన అన్నారు. మంచితనం తనకు మారుపేరని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామస్తుడికి పూర్తిస్థాయిలో బాధ్యతగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు సాయి వికాస్ రెడ్డి, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, మంగంపేట అధినేత తల్లెం రమణారెడ్డి, తిరుపాల్ తో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు నవీన్ తో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి విజయం చారిత్రాత్మకం

### : కడప టీడీపీ ఎమ్మెల్యే మాధవిరెడ్డి దంపతులను సత్కరించిన కొంకుల రాంబాబు

బద్వేలు అర్బన్, జూన్ 06 ప్రభాతవార్త :

తెలుగుదేశం,బీజేపీ, జనసేన కూటమి విజయం చారిత్రాత్మకమైనదని టీడీపీసీనియర్ నాయకులు కొంకుల రాంబాబు, శ్రీనివాసులు, వెంకటరమణలు అన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పట్టణ టీడీపీ ఎమ్మెల్యే గా పోటీచేసి ఘన విజయం సాధించిన మాధవిరెడ్డి, మరియు జిల్లా టీడీపీఅధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాసుల రెడ్డిని గురువారం వారి స్వగృహంలో మర్యాదపూరకంగా కలిసి పూల బొకే శాలువాఅందజేసి ఘనంగా సత్కరించడంజరిగిందని టీడీపీ సీనియర్ నాయకులు రాంబాబు అన్నారు. అనంతరం కొంకులరాంబాబు మాట్లాడుతూ కడప ఎమె ్మల్యేగా మాధవిరెడ్డి అత్యధిక మెజార్టీ గెలుపొందడం చారిత్రాత్మకమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అహంకార పూరిత నియంత పాలనకు చరమగీతం పాడుతూ నారాచంద్రబాబు నాయుడు సారధ్యంలోవిజయాన్ని అందుకున్నారు. టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన ప్రభావం ఈ ఎన్నికలలో ప్రదాన పోత్రపోసించిందన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని అందుకేకూటమి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అంజి, కేశవ రాముతో పాటు పలువురు పాల్గొన్నారు.



## వ్యవసాయ సలహాదారు పదవికి రాజీనామా



దువ్వూరు, జూన్ 06, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పదవికి రాజీనామా చేసినట్లు తిరుపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్నిరాష్ట్ర చీఫ్ సెక్రటరీకి మెయిల్ ద్వారా పంపినట్లు ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోకొత్త ప్రభుత్వం ఏర్పాటు కానున్న సంధర్భంగా ఈ రాజీనామా చేసినట్లు తిరుపాల్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిందన్నారు.

## వరద విజయంతో కొనిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు

ప్రొద్దుటూరు, జూన్ 06, ప్రభాతవార్త:

రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా నంద్యాల వరదరాజుల రెడ్డి అఖండ మెజార్టీతోవిజయం సాధించిన నేపథ్యంలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అమృతనగర్‌లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం సంబరాలు జరుపుకున్నారు.ఈ సంధర్భంగా ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ అమృతనగర్-2 వాసులు బాణాసంచా పేల్చుతూ గజమాలతో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఘనంగాసన్మానించారు. అనంతరం వారికి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు హాజరుకాగా, అమృతనగర్

వాసులు వారికి సాదర స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా కొనిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో శక్తివంచన లేకుండా టిడిపి గెలుపకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలియజేస్తూ, అమృతనగర్ నందు టిడిపిని ఆదరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ జబీవుల్లా, కౌన్సిలర్‌మునీర్, టిడిపి యువ నాయకులు కొనిరెడ్డి హర్శవర్ధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి, జింకా రమణమూర్తి, జంబాపురం ఆంజనేయులు, బద్వేల్ వాసు, మాజీ జడ్పీటీసీవెల్లాల భాస్కర్, స్థానిక యువ నాయకుడు బాబావలి, గాలిపోతుల సుదర్శన్, పలువురు, కార్యకర్తలు, అమృతనగర్ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి



కమలాపురం, జూన్ 6, ప్రభాతవార్త: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి ఆయన తండ్రి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిలు అమరావతిలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా పుత్తా కుటుంబీకులు కూడా చంద్రబాబును కలిశారు.

## కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపును ఇవ్వండి

### టిడిపి ఇన్చార్జీ ప్రవీణ్‌కుమార్ రెడ్డి విజ్ఞప్తి



ప్రొద్దుటూరు, జూన్ 06, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపును ఇచ్చి గౌరవించాలని ప్రొద్దుటూరునియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన అమరావతిలోని చంద్రబాబు నివాసంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను కలిసి ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన నారా లోకేష్‌కుఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన బీసీ నేత నందం సుబ్బయ్య హత్య కేసుని సీఐడితో విచారణ చేయించి అసలైన దోషులనుశిక్షించాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అవినీతి, అక్రమాలు, అరాచక పాలనపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలనివినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రొద్దుటూరులో ఇప్పటికే జిల్లా ఆసుపత్రి ఉన్న నేపథ్యంలో దానికి అనుగుణంగా మెడికల్ కాలేజి మంజూరు చేసేలా కృషి చేయాలనికోరారు. ప్రొద్దుటూరు పట్టణంలో రోడ్లు, డ్రైనేజి, వైద్యం వంటి మొదలగు మౌళిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల మంజూరు చేసి ప్రొద్దుటూరు నియోజకవర్గంఅభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. వైసీపీ పాలనలో ఐదేళ్లు పాటు కష్టపడి పనిచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించాలనికోరారు. యువగళం పాదయాత్రలో లోకేష్ గారి పైన కోడి గుడ్డు దాడి, అలాగే రాజా ఫౌండేషన్(డాడి హోం) రాజారెడ్డి హత్య కేసును తప్పుదారి మళ్లించడంలో ముఖ్యపాత్రధారి అయిన సీఐ ఇబ్రహీం పైన విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలపైనపెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో గత మూడేళ్లుగా జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని,ఉక్కు పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలని, చిన్న మధ్య తరహా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకు ఉపాధి కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు, ఒక బాలుడు అరెస్ట్



## అమీర్‌బాబును కలిసిన మత గురువులు



కడప వైద్యవిభాగం, జూన్ 6, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా విజయ దుందుభి మోగించిన సందర్భంగా గురువారం నగరంలోని కోఆపరేటీవ్ కాలనీలో ఉన్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఎస్.అమీర్‌బాబు స్వగృహంలో ముస్లిం మత గురువులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని దయ వల్ల తెదేపా అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అమీర్‌బాబు ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. పదవి వస్తే ప్రజలకు మరింత సేవ చేయగలరని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేత అమీర్‌బాబు మాట్లాడుతూ కడపలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. మాధవిరెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటి గడపకు వెళ్లి కృషి చేయడం జరిగిందన్నారు. టీడీపీ అభ్యర్థిని గెలిపించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అమీర్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## చినుకు రాలిందో ఇక చిత్తడే..



పెండ్లిమర్రి, జూన్ 6, ప్రభాతవార్త: ఈ చిత్రం పెండ్లిమర్రి మండలం వెల్లటూరు ప్రధాన రహదారి. చిన్నపాటి వర్షానికి రహదారి మొత్తం జలమయం అవుతుంది. గత నాలుగు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి. అధికారులకు చెప్పినా రావడం, చూడడం తప్ప చేసేది లేదని ప్రజలు వాపోతున్నారు. మరి అధికారులు ఎప్పుడు కరునించి రహదారిని బాగు చేస్తారో అని స్థానిక ప్రజలు వేచి చూస్తున్నారు.

## తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం



పెండ్లిమర్రి, జూన్ 6, ప్రభాతవార్త: మండలంలోని రేపల్లె గ్రామం వద్ద ఉన్న తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి తెదేపా నాయకులు పాలాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. తెదేపాను ప్రజలు అత్యధిక మెజార్టీ గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా చైతన్యరెడ్డికి అత్యంత భారీ మెజార్టీ గెలిపించడం సంతోషకరమన్నారు. ఈ మేరకు అభిమానులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ యాదవ్, రామ గంగిరెడ్డి, అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రసాద్‌బాబును శాలువాతో సత్కరించిన మల్లెల శ్రీవాణి



రాయచోటి, జూన్ 6, ప్రభాతవార్త: రాజంపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి మల్లెల శ్రీవాణి గురువారం రాయచోటిలో గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఆమెతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాలు




రామాపురం, జూన్ 6, ప్రభాతవార్త: గత నెల రోజులుగా స్థానిక గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాలు గురువారంతో ముగిశాయని గ్రంథాలయాధికారి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చిన దృష్ట్యా వారి సమయం వృథా కాకుండా ఉండేందుకు గ్రంథాలయ వేసవి శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్రీడలు వంటి వాటితో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రంథాలయంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవడం వల్ల తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా సమాజంలో తగిన విలువ పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా ప్రసన్న ఆంజనేయస్వామి రథోత్సవం

### - ప్రసన్నాంజనేయ స్వామి ధర్మకర్త నాగేంద్ర



కడప కార్పొరేషన్, జూన్ 6, ప్రభాతవార్త: వాయు పుత్రుడు అయిన హనుమతుండి రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించినట్లు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ధర్మకర్త నాగేంద్ర తెలిపారు. ఈ రథోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించి తరించిపోయారు. ప్రాంగణమంతా అనుమతి నామస్మరణతో మారుమోగింది. కడప నగరంలోని వక్కలపేటలో కొలువుదీరిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారిని అలంకరించి పూజారుడు పూజలు నిర్వహించారు. ప్రసన్న ఆంజనేయుడిని కనులారా వీక్షించడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. ధర్మకర్త నాగేంద్ర మాట్లాడుతూ భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారిని వక్కలపేట పురవీధుల్లో రథంపై ఊరేగించినట్లు చెప్పారు. రథోత్సవం తిలకించేందుకు నగరంలోని పలు వీధుల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నాగ సుబ్బయ్య, భక్తులు, మహిళలు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.

## కూటమి గెలుపుతో ఆలయాలలో ప్రత్యేక పూజలు

### - సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామ్మోహన్‌రెడ్డి



రాయచోటి, జూన్ 6, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలోని వీరబల్లి మండలం సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామ్మోహన్‌రెడ్డి పలు ఆలయాల్లో గురువారం పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో మార్పు రావాలనే ప్రజలు కోరుకున్నారని దీంతో కూటమి గెలుపుతో ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి చెందుతుందని అందుకోసమే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. ఆయనతో పాటు యువత, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి
- అందరి అభిమతం పర్యావరణహితం కావాలి
- జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి వెల్లడి




సంబేపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి మిషన్ లైఫ్ వారోత్సవాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విద్యార్థులతో ర్యాలీని ప్రారంభించారు. పాఠశాల మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి గుండా కొనసాగింది. విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకొని మొక్కలు నాటుదాం-కాలుష్యాన్ని నివారిద్దాం, ప్లాస్టిక్ బ్యాగులు వద్దు - గుడ్డ సంచులే ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఏడీ ప్రసాద్‌బాబు, ఏపీఓ ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, సమగ్ర శిక్ష సెక్టోరల్ సిబ్బంది కరుణాకర్, బాలాజీ, మధుసూదన్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన పాలన వ్యవస్థను చంద్రబాబు చక్కదిద్దుతారు

### :కోమరావెంకటనరసయ్య

ఒంటిమిట్టజూన్6ప్రబాతవార్త: గత 5 సంవత్సరాలు రాష్టంలో ధ్వంస మైన పాల న వ్యవస్ద సాగిందని దానిని చక్కదిద్దే బాధ్యత రాష్టనికి కాబోయె ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తీసుకుంటారని రాష్ట మాజీ డైరక్టర్ కోమరా వెంకటసరసయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూరాష్టంలో దుర్బరంగా ఆర్ధిక పరిస్దితి నేడు నెలకోని వుందనిదానిని చంద్రబాబునాయుడు ఒక్కడే చక్కదిద్దుతారని తెలిపారు.రాష్టంలోని ఒటర్లు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మాండమైప పట్టం కట్టారన్నారు.జగన్ ఆహంకారపూరిత దోరణి వలన ఈ రోజు ఉమ్మడి కడప జిల్లాలో ఏడు సీట్లను ఎన్డీఏ కూటమి కైవసం చేసుకుందన్నారు.రాష్ట వ్యాప్తంగా ఇసుక ,ల్యాండ్,మైన్,వైన్‌మాఫీయాలను తన ఆడ్డగోలు సంపాదన కు ఎంపిక చేసుకోని లక్షలకోట్లు ప్రజాదనాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం జరిగిందన్నారు.రాష్ట మహిళా టిడిపి నాయకురాలు, మాజీ ఎంపిటిసి ఓబినేని సుబ్బమ్మ మాట్లాడుతూప్రజలు సరైన తీర్పు ఇచ్చారన్నారు. రాష్ట ఆభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాద్యమన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి నాయకులు మెదుగలు నరసింహాలు,మామిళ్ళ శ్రీహరి,డాక్టర్ శివకుమార్,న్యాయవాది ఆదినారయణ,రామకృష్ణయ్య, వెంకటరమణ,వెంకటేష్,జవ్వాజి వెంకటరమణ , పత్తి కృష్ణయ్య తదితరులుపాల్గోన్నరు.

## అధికారులకు స్వీట్లు పంచిన తెదేపా నాయకులు



తంబళ్లపల్లె, జూన్ 6, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలోని ప్రభుత్వ అధికారులకు తెదేపా కూటమి నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. గురువారం రాష్ట్రంతో పాటు కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన శుభ సందర్భంగా మండలంలోని ఎంపీడీవో, ఐకేపీ, ఉపాధి హామీ, తహసీల్దారఉ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలోని అధికారులకు తెదేపా మహిళా నాయకురాలు సిద్దమ్మ ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టారు. రాబోయే రోజుల్లో మంజూరయ్యే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి పంపిణీ చేసి నిరుపేద వర్గాలను ఆదుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, పురుషోత్తం, యువత గంగరాజు, బాలకృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్ప, బాలాజీ, బేరి శ్రీనివాసులు, సోమశేఖర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె, జూన్ 6, ప్రభాతవార్త: తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి జూన్ 6న పుట్టిన రోజు సందర్భంగా గురువారం స్తానిక వైకాపా నాయకులు మల్లయ్య కొండ శివాలయంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేరుతో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, సహాయ పూజారి మల్లికార్జునలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా మల్లయ్య కొండలో వెలసిన గౌరీమాత ఆలయం, వినాయకుడి గుడి, వీరన్న గెవి, వెలుగు మల్లమ్మ ఆలయాలతో పాటు కొండ కింద ఆంజనేయ స్వామి, వినాయ స్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో తరించాలని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆకాంక్షించారు.



## విత్తన దుకాణాలు తనిఖీ



కమలాపురం, జూన్ 6, ప్రభాతవార్త: మండలంలోని విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాదారులు రైతులకు నాణ్యమైన మరియు అనుమతి గల విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులను మాత్రమే అమ్మాలని మండల వ్యవసాయాధికారి ఎం.సరస్వతి తెలిపారు. మండలంలోని ప్రతి దుకాణాదారుడు నిబంధనలకు లోబడే ఎరువులు విత్తనాలు, పురుగు మందులు అమ్మకాలను జరపాలని సూచించారు. ఎంఆర్‌పీ ధరలకు లోబడే విక్రయించాలన్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అలాగే స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టిలను పరిశీలించారు. రైతులు కూడా కొన్న ఎరువులు, మందుల వాటికి రసీదులు పొందాలన్నారు. పలు రికార్డులు పరిశీలించి డీలర్లకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని డీలర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు ఒక్క రూపాయి పంచలేదు

### - షర్మిలారెడ్డి, తనకు ఓట్లు వేసినందుకు ధన్యవాదాలు

### - విలేకరుల సమావేశంలో అఫ్జల్‌ఖాన్



కడప వైద్యవిభాగం, జూన్ 6, ప్రభాతవార్త: ప్రజలకు ఒక్క రూపాయి కూడా పంచలేదని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీపైన ఆధరణ చూపించారని మాది ఓటమి కాదని గెలుపని కడప కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ అన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 15 రోజుల్లోనే తమను ప్రజలు బాగా ఆదరించారని రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. షర్మిలా రెడ్డికి, తనకు ఓట్లు వేసినందుకు ధన్యవాదాలన్నారు. అంజాద్ బాషాకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ముస్లింల ఓట్లు మాకు అవసరం లేదని ఆయన చెప్పడం సిగ్గుచేటన్నారు. తనకు 24,500 ఓట్లు రావడం సంతోషమని ప్రజల సమస్యల కోసం నిత్యం కృషి చేస్తానన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు, ఒక బాలుడు అరెస్ట్



కడప క్రైం, జూన్ 6, ప్రభాతవార్త: కడప టుటౌన్ పీఎస్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను అలాగే ఒక బాలుడిని అరెస్టు చేసినట్లు కడప టుటౌన్ పోలీసులు తెలిపారు. నగరానికి షేక్ సమీర్, మహబూబ్ బాషా, షేక్ మహ్మద్ రఫీ, షేక్ షామీర్‌లతో పాటు ఒక బాలుడిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 10 .5 కేజీల గంజాయి మరియు 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గంజాయి నేరంలో పాల్గొన్న వారిపై హిస్టరీ సీట్లు తెరుస్తామని పదే పదే ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రషాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### - మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా



కడప కార్పొరేషన్, జూన్ 6, ప్రభాతవార్త: ఎన్డీయే కూటమికి రాష్ట్ర ప్రజలు 164 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని కడప మాజీ డిప్యూటీ మేయర్, టీడీపీ నేత ఆరీఫుల్లా పేర్కొన్నారు. కడప నగరంలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు కట్టించిన అన్న క్యాంటీన్లు, హజ్‌హౌస్‌ను సర్వనాశనం చేశారన్నారు. ఇసుక అక్రమ రవాణా చేయడంతో భవన నిర్మాణ కార్మికులు ఎంతో మంది ఇబ్బందులు పడ్డారన్నారు. దేశంలోనే డిజిటల్ లావాదేవీలు చేస్తుంటే ఆంధ్ర రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. నకిలీ మద్యంతో ఎన్నో వేల ప్రాణాలు కోల్పోయారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి అమలు చేశారన్నారు. అందుకోసమే రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు ఏకథాటిగా ఏకమై తెదేపా అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు.జగన్‌అరాచకాలు చేశారని అందుకోసమే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్



రామాపురం, జూన్ 6, ప్రభాతవార్త: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ పరిధిలో కొండవాండ్లపల్లె రోడ్డు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టరును గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. అక్రమంగా ఇసుకను ట్రాక్టరు ద్వారా రాయచోటికి తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రామాపురం పోలీసులు వెళ్లి ఇసుక ట్రాక్టరును రామాపురం పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ట్రాక్టరు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఏపి మోడల్ స్కూల్లో 7,8,9 తరగతులలో మిగిలిన సీట్లు ప్రవేశం కొరకు ధరఖాస్తులు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె,జూన్ 5,ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె ఏపి మోడల్ స్కూల్లో 7,8,9 తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోవంటి రెడ్డి శివశంకర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 10వ తేదీలోపు ధరఖాస్తులు మోడల్ స్కూల్ నందు అందించాలన్నారు. చదువుతున్న తరగతి స్టడీ సర్టిఫికేట్తో విద్యార్థి,అమ్మ,నాన్న ఆధార్ కార్డులు రెండు పాస్పోట్ సైజ్ ఫోటోలు పాటశాలలో అందజేయాలన్నారు.పరిక్ష నిర్వహించి మెరిట్ ప్రకారం ఎంపికలు ఉంటాయన్నారు.7వ తరగతి స్టేట్ సిలబస్,8,9,తరగతులు సెంట్రల్ సిలబస్ ఉంటాయన్నారు.విద్యార్థులు విషయాన్ని గమనించి దఱఖాస్తులు చేసుకోవాలన్నారు.

## గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలి

### రాష్ట ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్



మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయితీ చెంచులక్ష్మి గిరిజన కాలనీలో గత రెండేళ్ళుగా పూరిగుడిసెలో నివసిస్తున్న గిరిజనులకు పక్కా భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని గిరిజన సమాఖ్య రాష్ట ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన కమ్యూనిస్టు పార్టీ నాయకులతో కలసి గిరిజన కాలనీని సందర్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ గుడిసెల్లో జీవనం సాగిస్తున్న వీరికి కొత్త ప్రభుత్వం వెంటనే ఆదుకొని మౌళిక వసతులుకల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు గిరిజనులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అధికారులు గిరిజన కాలనీలను సందర్శించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలుచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నాయకులు సిద్దయ్య, అనసూయ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్ళులో టిడిపి విజయంపై సంబరాలు

కురబలకోట, జూన్ 6 ప్రభాతవార్త :



కురబలక్టో మండలం అంగళ్ళు గ్రామంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఎన్‌డియే కూటమి విజయంపై సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలనో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సురేంద్రయాదవ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టిడిపి. జనసేన, బిజెపి పార్టీల కూటమి అభ్యర్థులు అఖండ విజయాన్ని సాధించిన నేపథ్యంలో విజయోత్స వ సంబరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కాబోతున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ బాణసంచాపేల్చుతూ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో తెట్టు ఉపసర్పంచ్ బొగ్గుభాస్కర్, మాజీ ఎంపిపి తిమ్మరాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ లక్ష్మన్న, సదాశివ, జీవరత్నవం, రమేష్, అశోక్, బాలక్రిష్ణ, శంకర్‌రెడ్డి, అలంవల్లి, ఉత్తరాది శ్రీనివాసులు, రాజారెడ్డి, ముస్కిన్‌ల్లి, ఎంవి.నాయుడు, బాలక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన గెలుపుపై నాయకులు సంబరాలు

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :



పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌తో పాటు రాష్ట్రంలో జనసేన పార్టీ ఎంపి, ఎమ్మెల్యేలు సంపూర్ణ మెజార్టీతో గెలుపొందడంపై నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్‌నుకట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అరాచకపాలనతో విసుగుచెంది రాష్ట్రంలో ప్రజలు జనసేన పార్టీతో పాటు, తెలుగుదేశం, బిజెపి అభ్యర్థులను సంపూర్ణ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన ప్రతి ఒక్కరికి వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికా లక్ష్మీదేవి, శంకరా, చంద్రశేఖర్, దరణి, గణేష్, మల్లికార్జున, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి అరాచకపాలనకు చమరగీతం
## రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు చినబాబు



మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

రాయలసీమలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకపాలనకు ప్రజలు చమరగీతం పాడారని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు తెలిపారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా పాలనలో నాయకుల అరాచకం, భూకబ్జాలు, దౌర్జాన్యాలు పట్ల ప్రజలు విసుగుచెంది తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ ఇచ్చారన్నారు. టిడిపితో పాటు జనసేన, బిజెపిలో కూడా ప్రజలు పట్టం కట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో గెలిపించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. గతంలో తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడుపై, తమపైన పెట్టిన కేసులకు ప్రతీకారంగా చర్యలు తీసుకొంటామన్నారు. కబ్జాలకు గురైన పేదల భూములన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందన్నారు. తంబళ్లపల్లె, పుంగనూరుల్లో వీరి ఆటలు ఇక సాగవన్నారు. ప్రజలు డబ్బుకు విలువ ఇవ్వకుండా మానవత్వానికి పట్టం కట్టారన్నారు. రాష్ట్రంలో ధర్మమే గెలిచిందన్నారు. ప్రతిపక్ష హోదా కోల్పోయిన జగన్‌మోహన్‌రెడ్డికి ఇక పుట్టగతులుండవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోడెం సిద్దప్ప, రాటకొండ మధుబాబు, దొరస్వామినాయుడు, సర్పంచ్ ప్రభాకర్, నాందేడ్ల అరుణ్‌తేజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎస్ఐ రాష్ట్ర కార్యదర్శిగా పిటిఎం శివప్రసాద్



మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

బిఎస్ఐ రాష్ట్ర కార్యదర్శిగా పిటిఎం శివప్రసాద్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఆయుస్మాన్ హరిబాబు నియామకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ బౌద్ద ధర్మ వ్యాప్తి కోసం గత 15ఏళ్ళుగా క్రీయాశీలకంగా పనిచేస్తున్న తనకు కార్యదర్శితో పాటు బోదశ్రీ అవార్డు ప్రధానం చేశారన్నారు. బిఎస్ఐ సొసైటిని 1955లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఏర్పాటు చేశారన్నారు. దేశంలో బౌద్ధం పునరుద్దరణకోసం ఈ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తనకు రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఈ భాధ్యతను చిత్తశుద్దితో పనిచేస్తానన్నారు. ఈయన నియామకంపై ప్రజాకవి పోతబోలు రెడ్డప్ప, బురుజు లక్ష్మినారాయణ, జిల్లా అధ్యక్షులు కెవి.రమణ, బాస్ కన్వీనర్‌లు అభినందించారు.



విజయవాడ విమానాశ్రయం నందు ధర్మవరం నియోజకవర్గ అభ్యర్థి గా ఘన విజయం సాధించిన బిజెపి జాతీయ కార్యదర్శి శ్రీ సత్య కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బారాయుడు

# కీళ్ల నొప్పులకు రోజ్‌హిప్‌టీ



అందం, ఆరోగ్యం కోసం.. సంప్రదాయ టీ స్థానంలోకి హెర్బల్ టీలు వచ్చాయి. వాటిల్లోనూ యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే రోజ్‌హిప్ టీ తీసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు.

✦. సాధారణ హెర్బల్ టీలతో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦. రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్లని అదుపుచేసి.. గుండెజబ్బులు రాకుండా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది.

✦. తుంటి, కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతర్గత వాపుల రాకుండా చూస్తుంది. ఈ టీని నిత్యం తాగేవారికి విటమిన్ సి, విటమిన్ ఇలు పుష్కలంగా అందుతాయి. ఈ విటమిన్లు.. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందించి వయసు ఛాయలని వెనక్కి నెడతాయి. □

# కొవ్వును కరిగించాలా?

శొంఠిపొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా.

ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోనాలు కూడా ఉన్నాయండోయ్!



❖ రోజూ కాసింత శింఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠిపొడి వేసిన అన్నం తింటే నొప్పి కూడా తగ్గుతుంది. ❖. కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం. ❖ కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్య తో బాధపడే వారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.

# పిల్లలు సెలవుల్లో సరదాగా..

ముందు ఖాళీ బాటిళ్లను తీసుకోవాలి. క్రాఫ్ట్ స్టోర్‌లో దొరికే కలర్ ఇసుకను తీసుకొచ్చి వాటిల్లో వేయాలి. ఆ తర్వాత ఓ కర్రకు చెక్క లేదా గట్టిగా ఉండే ప్లాస్టిక్ రింగునొకదానినన కట్టి వేలాడదీయాలి. మరో పెద్ద రింగు మధ్యలో బాటిల్‌ను అడ్డంగా ఉంచండి. ఇప్పుడు ఆ కర్ర సాయంతో ముందుగా ఎవరైతే బాటిల్‌ను నిలువుగా నిలబెడతారో వాళ్లు గెలిచినట్టు! ఈ ఆట పిల్లల్లో ఏకాగ్రత, మెంటల్ బ్యాలెన్స్‌ను పెంచుతుంది.



# పిల్లలని సమానంగానే చూస్తున్నారా?

**ఇంట్లో ఒకరికి మించి పిల్లలు ఉంటే చాలు.. తరచూ తగాదాలే.** 'అన్ననే నువ్వు బాగా చూస్తావ్'. చెల్లికే నువ్వు అన్నీ కొనిస్తావ్ అంటూ అలకబూనుతుంటారు. ఇది కొంతవరకూ పరవాలేదు కానీ తోబుట్టువులపై ద్వేషం పెంచుకునే వరకూ వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. ఇందుకోసం నిపుణులు ఏం సలహా ఇస్తున్నారంటే..

✦ తల్లిదండ్రులుగా ఇద్దరు పిల్లల్ని వేర్వేరుగా చూడాలన్న పక్షపాతం మీకు లేకపోయి ఉండొచ్చు. కానీ తరచూ ఒకరితో ఒకరు గొడవ పడటం, చిన్నబుచ్చుకోవడం చేస్తుంటే.. వారికి కాస్త మీ ప్రేమ అవసరం అని తెలుసుకోండి. ఇద్దరూ సమానమే అని చెప్పే ప్రయత్నం చేయండి. తనతో మీరు చిన్నప్పుడు ఎంత చనువుగా ఉండేవారో చెబుతూ ఉండండి ఇది తనలోని అభద్రతా భావాన్ని దూరం చేస్తుంది.
ఆ జ్ఞాపకాలన్నీ క్రమంగా తన అపోహల్ని దూరం చేయొచ్చు.

✦ అమ్మానాన్నలు వయసులో చిన్నది కదా అని ఆఖరిదానికి అడిగినవన్నీ తెచ్చివ్వడంలో తప్పులేదు. కానీ, అదే సమయంలో పెద్దవాడి ఇష్టాలకూ ప్రాధాన్యం ఇవ్వండి. లేదంటే, మీకూ, తనకీ, మధ్య చెల్లి వచ్చిందనే అభద్రత బాధ తోబుట్టువుతో గొడవలకు దారితీస్తాయి.

✦ పిల్లల్లో అల్లరి, గిల్లికజ్జాలు మామూలే తప్పొప్పులు ఇద్దరివైపూ ఉంటాయి. అలా కాకుండా పెద్దాడే చేసుంటాడు. లేదా చిన్నదే చేస్తుందిలా అనే నిర్ధరణకు వచ్చేయకండి. సమస్య ఏంటో తెలుసుకుని సరిదిద్దినప్పుడు గొడవలు రావు. ఇంకోసారి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకునే పరిస్థితి ఉండదు. □



# సంగీతం.. చెవులకే కాదు !



**కొన్ని పాట లు శరీరంలో పులకలు తెప్పిస్తాయి. మరికొన్ని చల్లటిగాలేదో చుట్టుముట్టిన భావనని కలిగిస్తాయి.** కొన్ని వ్యక్తం చేయలేని శోకాన్నేదో కలిగిస్తే.. మరికొన్ని తెలియని ఆనందాన్ని పుట్టిస్తాయి. ఎందుకు జరుగుతోందిలా? అన్న ప్రశ్నకి సంగీతం మనసులో తెచ్చే స్పందనలే ఇందుకు కారణమని చెబుతూ వచ్చారు ఇంతకాలం. కానీ ఒక్క మనసే కాదు శరీరమూ సంగీతానికి రకరకాలుగా స్పందిస్తోందని తాజాగా తేల్చారు శాస్త్రవేత్తలు. ఇందుకోసం 528 మందితో ఓ అధ్యయనం నిర్వహించారు. వాళ్లకి వినిపించడానికి కొన్ని వాయిద్య సంగీత భాగాల్ని ఎంచుకున్నారు. వాళ్ల ముందు మానవ శరీరభాగాలతో ఉన్న టచ్‌స్క్రీన్ బొమ్మని ఉంచారు. ప్రతిసారీ సంగీతాన్నీ విన్న పది సెకన్ల తర్వాత వాళ్ల శరీరంలో ఏ భాగం స్పందిస్తోందో దాన్ని టచ్‌స్క్రీన్‌లోని బొమ్మని తాకి చెప్పమన్నారు. దాదాపు అందరూ కొన్ని పాటలతో తమ హృదయ స్పందన పెరుగుతోందనీ, మరికొన్నింటితో ఉదరభాగంలో ఏదో కదులుతున్నట్టు భావించామనీ చెప్పారట! దీన్నిబట్టి సంగీతం అన్నది మనసుపైనే కాదు శరీరంమీదా ప్రభవాన్ని చూపుతోందని తేల్చారు శాస్త్రవేత్తలు. ముఖ్యంగా పాట మొదలైనప్పటి నుంచీ చివరిదాకా సాఫీగా సాగే మెలడీ ఉదర(గట్) భాగాల్లో అవ్యక్తానుభూతికి కారణమైతే.. అక్కడక్కడా మలుపులున్న సంగీతం హృదయ స్పందనల్నీ పెంచుతోందని విశ్లేంచారు. □

## చంద్రబాబు, నారా లోకేష్‌ను కలిసిన యువనేత రితేష్‌రెడ్డి



బద్వేలు, జూన్ 6 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో టీడీపీ ఊహించని మెజార్టీ స్థానాలు సాధించడమే కాకుండాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో బద్వేలు తెలుగుదేశం యువనేత రితేష్‌రెడ్డి విజయవాడలోని ఊడవల్లిలో నారా చంద్రబాబునాయుడును మరియు నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛాలతో చంద్రబాబునాయుడుకు శుబాకాంక్షలు తెలిపారు. పార్టీ పరిస్థితిపై ఇరువురు చర్చించడమే కాకుండాబద్వేలులో జరిగిన పరిణామాల గురించి యువనేత రితేష్ చంద్రబాబుకు వివరించినట్లు తెలిసింది. ఈ ఎన్నికలలోసమిష్టి కృషితోనే గెలుపు గుర్రాలు పరుగులు పెట్టాయని రితేష్‌రెడ్డి అన్నారు. బద్వేలులో కూడా వైసీపీకి ఉన్న పట్టునుపూర్తిస్థాయిలో అణగదొక్కడం జరిగిందని బీజేపీ , జనసేన నాయకులు కృషి ఎనలేనిదని అయినప్పటికీ వారు అనుకున్నఅంచనాలను అందుకోలేకపోయారన్నారు. అనంతరం నారా లోకేష్‌ను కలిసి బద్వేలు పరిస్థితిని వివరించారు. రితేష్ వెంటఎస్‌బీవీఆర్ కళాశాల ఏవో సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది జన్మదిన వేడుకలు



బద్వేలు అర్బన్, జూన్ 06 ప్రభాతవార్త :

జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ఆవులేటి శేఖర్ రాయల్, రమణల ఆధ్వర్యంలో పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో

ని ఆనంద నిలయం, నిరాశ్రయుల వసతిగృహంలోని వృద్ధులకు రుచికరమైన భోజనంతో పాటు పండ్లను పెద్ది సుధాకర్,నంద్యాల వెంకట సురేంద్రబాబు, పిన్నిబోయిన నరసింహ యాదవ్, మౌలాలితో పాటు పలువురి ఆధ్వర్యంలో వితరణ చేయడంజరిగింది. అనంతరం ప్రత్యేక కేక్ కట్ చేయించి అనాథ వృద్ధులకు తినిపించారు. హైపర్ ఆది జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్‌తో పాటు

పలువురు పాల్గొన్నారు.

## బీసీజీ టీకా వేసుకుందాం... టీబీని అంతం చేద్దాం

పీలేరు, జూన్ 06 ప్రభాతవార్తః వ్యాదుల నిర్మూలనలో ప్రజల సహకారం తోడైతే సక్సెస్ సాధ్యమని అందుకు సంపూర్ణఅవగాహన మరింత అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ డానీ ఫ్రాంక్లిన్ అన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యవిభాగం క్షయ వ్యాధి నిర్మూలన నిమిత్తం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వయోజనులు ఇచ్చే బీసీజీ టీకా క్షేత్ర స్థాయిలో టీకా పంపిణీ వాటి పనితీరు పరిశీలన నిమిత్తం నేడు పీహెచ్‌సీ తలపుల పరిధిలోని మేళ్లచెరువు, పట్టణ బండ్లవంక సచివాలయంలో నిర్వహిస్తున్నఇమ్యునైజేషన్ సెషన్‌ను డాక్టర్ వారి బందంతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా టీకా వాటి పనితీరు మీద, ప్రజలకు గల అవగాహనప్రజల స్పందన సిబ్బంది లబ్దిదారుల టీకా ఇచ్చే సాంకేతిక పరిజ్ఞానం పరిశీలించి విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందికి అవసరమగు సూచనలు సలహాలు ఇచ్చి ఎవరికి బీసీజీ టీకా ఇవ్వవచ్చు, ఎవరికి ఇవ్వరాదు తెలిపి ఇంటింటి సర్వేలో గుర్తించిన ప్రతి లబ్దిదారులు బీసీజీ టీకాలు సద్వినియోగం చేసుకుని ఫలితంగా టీబీ రహిత భారతావని నిర్మించగలరని డాక్టర్ డానీ ఫ్రాంక్లిన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, పీలేరుటీబీ యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు సీహెచ్‌ఓ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపుపై గుడిలో మొక్కులు తీర్చుకొన్న నాయకులు
## 101 టెంకాయలు కొట్టిన పుర్రా వెంకటరమణ



నిమ్మనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టిడిపి. జనసేన, బిజెపి పార్టీల కూటమి అభ్యర్థులు అఖండ విజయాన్ని సాధించిన నేపథ్యంలో విజయోత్సవ సంబరాలను నిమ్మనపల్లె టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, మల్లప్పల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకొన్నారు. ఈసందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి గుడిలో 101టెంకాయలు కొట్టి పూజలు జరిపారు. మదనపల్లె ఎమ్మెల్యేగా గెలుపొందిన షాజహాన్‌బాషా దాదాపు 5వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. ముఖ్యమంత్రి కాబోతున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకుఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ బాణసంచాపేల్చుతూ కేక్‌కట్‌చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్‌సభ్యులు సుధాకర్‌రావు, ఎంపిపి రెడ్డప్పరెడ్డి, మాజీ జడ్పిటిసి వసంత మునిరత్నం, రాజంపేట బిసి అధికార ప్రతినిధి లక్ష్మన్న, ఖాసీం, షఫి, విజయ్, నరేంద్ర, చిన్నబాబు, చంద్రా, శంకర్, మాజీ సర్పంచ్‌లు శ్రీరాములు, రఫి, లక్ష్మన్న, రమణ, అభిమానులు పాల్గొన్నారు. అదే విధంగా చౌకిళ్ళవారిపల్లెలో జయరామ్, మల్లికార్జున రెడ్డిల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి బళ్ళారి డ్రమ్స్ మధ్య కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు.

## ఓట్లు వేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు



వేంపల్లె, జూన్ 6, ప్రభాతవార్త ః పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన తనకు ఓట్లు వేసిన ప్రజానీకానికి ధ్రువకుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు చెప్పారు.

## ఈసారైనా రాష్ట్రానికి న్యాయం చేయాలి



వేంపల్లె, జూన్ 6, ప్రభాతవార్త ః

రాష్ట్రానికి ఈసారైనా న్యాయం చేయాలని కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. వేంపల్లెలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి వరాలు ప్రకటించిందన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా అమలు, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ అమలు, కడపలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు, తదితర వరాలు ప్రకటించిందన్నారు. దురదృష్టవశాత్తు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడంతో ఇవి అమలుకు నోచుకోలేదన్నారు. ప్రస్తుతం బీజేపీకి లోక్‌సభలో పూర్తి మెజార్టీ లేదని, తెదేపా మద్దతు తప్పనిసరి అన్నారు. కాబట్టి ఈసారైనా కేంద్రం నుండి చట్టపరంగా రాబట్టాల్సిన అంశాలను సాధించాలని ఆయన సూచించారు. లేదంటే జగన్ పార్టీకి పట్టిన పరిస్థితే మీకు తప్పదని తులసిరెడ్డి హెచ్చరించారు.

## వైసీపీ అహంకారానికి
## కూటమి విజయం చెంపపెట్టులాంటిది

### : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితను కలిసిన వేణుగోపాల్‌రెడ్డి
### :టీడీపీ సీనియర్ నాయకులు గంగసాని వేణుగోపాల్‌రెడ్డి



బద్వేలు అర్బన్, జూన్ 06 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి అత్యధిక స్థానాలు సాధించడం దేశ చరిత్రలోనేఒక గొప్ప విజయమని టీడీపీ సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ, జనసేన, కూటమికి ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలపించడం వైసీపీ నిరంకుశత్వాన్ని సూచిస్తోందన్నారు. గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రజలందరూఅనేక ఇబ్బందులు పడ్డారని ఎన్నికలు ఎప్పుడొస్తాయా, ఓటు ద్వారా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వేచి ఉన్న ప్రజలకుకూటమి ఒక వరంగా మారిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.ఇక ప్రజల సమస్యలు తీరినట్లేనన్నారు. గురువారం టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ గంగసాని వేణుగోపాల్‌పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే గౌరు చరితను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ప్రజాభిమానంతో గెలిచాం ట్యాంపరింగ్ వల్ల కాదు



టిడిపి మైనార్టీ నాయకుడు సిద్ధారం ఖదీరుల్లా

ఖాజీపేట, జూన్ 06, ప్రభాతవార్త: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఖాజీపేట మండలంలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ రావడం చాలా సంతోషంగా ఉందని ఖాజీపేటమండల ప్రజలకు టిడిపి మైనార్టీ నాయకుడు సిద్ధారం ఖదీరుల్లా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాభిమానంతో గెలిచామే తప్ప ట్యాంపరింగ్‌వల్ల కాదని కొంతమంది వైసీపీ నాయకులు ట్యాంపరింగ్ వల్ల గెలిచామని అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని హితవుపలికారు. 2019 ఎన్నికల్లో మీరు ట్యాంపరింగ్‌చేసి ఉంటే 150సీట్లు వచ్చాయా అని అన్నారు. సుధాకర్ యాదవ్ ఇంటింటికి వెళ్లి రెండు సార్లు ఓడిపోయాను ఒక సారి సాయం చేయండి అని ప్రజలను అడగడంతోఆయన మీద అభిమానంతో, డీఎల్ మద్దతుతో ఖాజీపేటలో మెజార్టీ వచ్చిందని ఆయన అన్నారు. ప్రజాతీర్పును వైసీపీ నాయకులు గౌరవించాలని ప్రజా తీర్పును అవహేళనచేయడం సరైన పద్ధతి కాదని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నామని సిద్ధారం ఖదీరుల్లా మండిపడ్డారు. మా ఓట్లు ఏమయ్యాయి అని కొంతమంది మండల వైసీపీ నాయకులు


అన్నవారు కనీసం ఓట్లన్న వేశారా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయకత్వంలో సుధాకర్ యాదవ్ నేతృత్వంలో మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి చేస్తారనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధారం ఖదీరుల్లా, కెకె బ్రదర్స్, ఇబ్రహీం, అజ్మతుల్లా, జాఫర్, సునీల్, అబ్దుల్లా, ఆసిఫ్, అర్షద్, మహమ్మద్‌లు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన భూమిరెడ్డి సూర్య



ప్రొద్దుటూరు, జూన్ 06, ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అఖండ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని అందుకున్న సంధర్భంగా టీడీపీజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ప్రొద్దుటూరు టిడిపి యువ నాయకులు భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి గురువారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో నేరుగాకలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో 175అసెంబ్లీ నియోజకవర్గాలకు గానూ 164మంది కూటమి అభ్యర్థులు శాసనసభ్యులుగా విజయం సాధించడం సంతోషకరమనితెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు భూమిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే వరదను సన్మానించిన
# ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో సంఘం



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 06, ప్రభాతవార్త: సాధారణ ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి యంయల్ఏగా గెలుపొందిన నంద్యాల వరదరాజుల రెడ్డిని ప్రొద్దుటూరు

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు కేజే రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో కామనూరులోని ఆయన స్వగృహంలో కామనూరులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా

కలిసి శాలువా, పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బరాయుడు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం



వేంపల్లె, జూన్ 6, ప్రభాతవార్త ః

ఏపీలో కూటమికి పట్టం కట్టిన ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్లు ఏపీ ఆమ్ ఆద్మీ పార్టీ తరపున కడప జిల్లా ఆప్ కోఆర్డినేటరు రహంతుల్లా పేర్కొన్నారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు, జనసేన అదినేత పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీకి రావల్సిన ప్రత్యేకహోదా, పోలవరం పూర్తయ్యేందుకు కావల్సిన నిధులు, తదితర వాటిని సాధించాలని ఆయన కోరారు.

## అంగన్వాడి సెంటర్లోను పెరటిలో మొక్కలు పెంచండి.
## సిడిపిఓ పద్మావతి



లక్కిరెడ్డిపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:

అక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి సెంటర్లల్లో పెరటిలో మొక్కలు పెంచాలని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పందిళ్లపల్లె పంచాయతీలోని తాటిమాకులపల్లె అంగన్వాడి సెంటర్లో పెరటిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడవల్సిన భాద్యత మన అందరిపై ఉందన్నారు. సెంటర్ పరిధిలో కూరగాయ మొక్కలు, టమోటా, వంగ, చిక్కుడు, పచ్చిమెరప, బెండ వంటి కాయగూర మొక్కలు నాటుకుంటే మంచిదని వీటితోనే పిల్లలకు మంచి ఆకుకూరలు వండిపెట్టాలన్నారు. చెట్లు నాటడం వలన భూమిని పునరిద్ధరించడానికి, ఎడారిని నిరోదించడానికి, మరియు కరవును ఎర్కొనవచ్చున్నారు. మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆమె సూచించారు. 01 పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆమె అంగన్వాడి వర్కర్లు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సైపర్వైజర్ దాద్బా, హైమావతి, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లె
## రాంప్రాసద్ రెడ్డిని కలిసిన అపాస్ ఉపాధ్యాయ బృందం



లక్కిరెడ్డిపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:

2024 ఎన్నికల్లో రాయచోటి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించిన మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని అపాస్ జిల్లా కార్యదర్శి నరసింభహులు, జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు తమ ఉపాధ్యాయ బృందంతో గురువారం ఆయనను కలిసి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగాలు తమ గెలుపు ఎంతో కృషి చేశారని ఉద్యోగాలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అపాస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు నరసింహులు, సుబ్బారెడ్డి, మల్లయ్య, నరసింహులు, వెంకటేశ్వర్లు, రాజా, సాయిచెరణ్ యాదవ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివీడు ప్రజల రుణం తీర్చుకుంటాంః మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి



గాలివీడు, జూన్ 6(ప్రభాతవార్త):

తన సోదరుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడంలో మంచి మెజార్టీని తెచ్చిపెట్టిన గాలివీడు మండల ప్రజల రుణం తీర్చుకుంటామని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గాలివీడులో పర్యటించిన ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన సోదరుడు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన కార్యకర్తలకు, అభిమానులకు ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. మండిపల్లి విజయం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరినీ గుర్తించుకొని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో స్థానిక నాయకత్వంతో మమేకమై మండల ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండపై మొక్కులు చెల్లింపు



గాలివీడు, జూన్ 6(ప్రభాతవార్త):

రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా టీడీపీ జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరుగులేని అఖండ విజయంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా, అదే విధంగా రాయచోటి నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయం సాధించడంతో గాలివీడు మండలంలోని పూలికుంట బోరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రఫీ, స్థానిక టీడీపీ నాయకులు రామాంజులురెడ్డి, నాగేశ్వరరావు, టోపీవలి, కొండారెడ్డి, వెంకట్రామిరెడ్డిలు గురువారం తంబళ్లపల్లి మల్లయ్యకొండ శ్రీ మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.

## పెద్దకురప్పల్లెలో టీకా వైద్యశిబిరం



రామసముద్రం, జూన్ 6 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో డాక్టర్ నూరుల్లా ఆధ్వర్యంలో బిసిజి టీకాలు వేయడం జరిగింది. డాక్టర్ నూరుల్లా మాట్లాడుతూ క్షయవ్యాధిలేని భారతదేశంగా చూడడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ టీకాలతో టిబి మరణాల తీవ్రతను నివారణ, రోగ నిరోదక శక్తి ఇస్తుందన్నారు. ఎలాంటి అనుమానాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌ఓ ఉమాదేవి, ఎఎన్‌ఎం గీతారాణి, భానుప్రియ, గాయత్రి, లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.